# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 215 పేజీలు - 6 గురువారం 27 జూన్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


## హైదరాబాద్- విజయవాడ హైవే విస్తరించాలి

■ కేంద్రానికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 26:** ఢిల్లీలో జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో రేవంత్ రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ, నూతన జాతీయ రహదారుల ప్రకటన, ఇప్పటికే జాతీయ రహదారులుగా ప్రకటించిన మార్గాల పనులపై కేంద్ర మంత్రి దృష్టికి సీఎం రేవంత్ తీసుకెళ్లారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని 6 వరుసలుగా విస్తరించాలని, ప్రాంతీయ రింగు రోడ్డు దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు.సంగారెడ్డి నుంచి నర్సాపూర్- తూప్రాన్- గజ్వేల్- జగదేవ్‌పూర్- భువనగిరి- చౌటుప్పల్ మార్గంలోని 158.645 కిలోమీటర్ల రోడ్లను జాతీయ రహదారిగా ప్రకటించారని నితిన్ గడ్కరీకి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రహదారి భూ సేకరణకు అయ్యే వ్యయంలో సగం తెలంగాణ ప్రభుత్వమే భరిస్తోందని కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ వివరించారు. తమ వంతుగా పనులు వేగవంతం చేశామని, కేంద్రం నుంచి సహకారం కావాలన్నారు. చౌటుప్పల్ నుంచి అమన్‌గల్- షాద్‌నగర్- సంగారెడ్డి వరకు ఉన్న 181.87 కిలోమీటర్ల రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కోరారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి, ఈ ఏడాది ఎన్‌హెచ్ఏఐ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ గౌరెల్లి జంక్షన్ నుంచి వలిగొండ- తొర్రూర్- నెల్లికుదురు- మహబూబాబాద్- ఇల్లెందు- కొత్తగూడెం వరకు రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించారన్నారు. ప్యాకేజీ కింద 69 కి.మీ.లకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని గడ్కరీ దృష్టికి రేవంత్ తీసుకెళ్లారు.హైదరాబాద్ నుంచి భద్రాచలం వెళ్లడానికి 40 కి.మీ. దూరం తగ్గించే రహదారిని వరంగల్ సభలో జైశ్రీరామ్ రోడ్‌గా నితిన్ గడ్కరీ చెప్పిన విషయాన్ని రేవంత్ గుర్తుచేశారు. ఈ హైవేలో మిగిలిన 3 ప్యాకేజీలకు మొత్తం 165 కి.మీ టెండర్లు పిలిచామని, వెంటనే పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇతర నేతలున్నారు.

వివరాలు 2లో

## వికలాంగుల రిజర్వేషన్‌పై తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్!




**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 26:** వికలాంగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విద్యా సంస్థల్లో వికలాంగులకు 5% రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలు, ప్రభుత్వం నుంచి సహాయం పొందుతున్న ఇతర ఉన్నత విద్యా సంస్థలు బెంచ్ మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తుల కోసం ఐదు శాతం కంటే తక్కువ సీట్లను రిజర్వ్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బెంచ్ మార్క్ వైకల్యం ఉన్న వ్యక్తులకు ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశానికి ఐదేళ్ల గరిష్ట వయోపరిమితి సడలింపు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

## కోర్టులోనే కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన సిబిఐ...



**తొలి అక్షరం/హైదరాబాద్/న్యూఢిల్లీ, జూన్ 26:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వ్యవహారంలో మనీల్యాండరింగ్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి , ఆమ్‌ఆద్మీపార్టీ (ఆప్) అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా, ఇదే కేసులో కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్ట్ చేసింది. ఆయన అరెస్ట్‌కు కోర్టు బుధవారం అనుమతించడంతో రౌస్ అవెన్యూ కోర్టు లోనే సీబీఐ అదుపు లోకి తీసుకుంది. అనంతరం న్యాయమూర్తి అమితాబ్ రావత్ ఎదుట హాజరుపరిచిన అధికారులు ఐదు రోజుల కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఇదే కేసులో ట్రయల్ కోర్టు గత గురువారం కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేయగా, దీనిపై ఈడీ హైకోర్టును ఆశ్రయించింది. దిగువ న్యాయస్థానం తమ వాదనలకు తగినంత సమయం ఇవ్వలేదని

వివరాలు 2లో

## ప్రధాని మోడీని కలిసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 26:**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన కుటుంబ సభ్యులతో కలిసి న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ భగవానుని 'విరాట్ స్వరూప్' విగ్రహాన్ని దత్తత్రేయ ప్రధానికి బహూకరించారు. వరుసగా మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. హర్యానా చరిత్ర, సామాజిక- సాంస్కృతిక వారసత్వం, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలపై ప్రధాని మోడీతో గవర్నర్ దత్తాత్రేయ చర్చించారు.గవర్నర్ సతీమణి బండారు వసంత, ఆమె కుమార్తె బండారు విజయలక్ష్మి, అల్లుడు డాక్టర్ బి.జిగ్నేష్ రెడ్డి, బండారు శివ శంకర్, దతాత్రేయ మనవరాళ్లు యశోధర రెడ్డి, వేదాంషి రెడ్డి కూడా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మిస్ యశోధర మిస్ వేదాన్షి కూడా ప్రధాని కోసం హిందీలో రెండు పాటలు పాడారు. ఈ పాటలు - 'మాం సే జ్యాదా మాత్రభూమి కో జిసనే మాన్ దియా, ఖుద్ కా జీవన్ భీ జైసనే" దిల్ పే హాథ రఖ్ కే యే కసమ్ లే హమ్ సభీ, న ఝుకేగా దేశ్ అపనా న ఝుకేంగే హమ్ కభీ!"లకు ముగ్ధులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారిని అభినందించి ఆశీర్వదించారు.




## గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించడం లేదా..?: హరీశ్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 26:** రాజకీయాలే పరమావధిగా నడుస్తున్న సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి గురుకుల టీచర్ పోస్టుల అభ్యర్థుల బాధలు కనిపించకపోవడం బాధాకరమని బిఆర్ఎస్ అగ్రనాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు ఎక్స్ వేదికగా మండిపడ్డారు. సిఎం ఇంటి ముందు మోకాళ్ల మీద నిలబడి ఎన్నిసార్లు అభ్యర్థించినా గురుకుల అభ్యర్థుల మొర ఆలకించకపోవడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకులాల్లో టీచర్ల కొరత లేకుండా చేసి, విద్యాప్రమాణాలు మరింత పెంచేందుకు గాను బిఆర్ఎస్ ప్రభుత్వం 9,210 టీచర్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టిందని హరీశ్‌రావు వివరించారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల వల్ల దాదాపు 2500 పైగా టీచర్ పోస్టులు మిగిలిపోయి, అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, పోస్టులు బ్యాక్‌లాగ్ అవ్వకుండా హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పోస్టులు భర్తీ చేసి, అభ్యర్థులకు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## వానలే వానలు..

- తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన



**తొలి అక్షరం/విశాఖపట్నం,జూన్ 26:** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఏపీలో ఐదు రోజులపాటు వర్షాలు పడే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెలిపింది.పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాల పడే ఛాన్స్ ఉందని పేర్కొంది. తెలంగాణలో రెండురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందని.. కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ

వివరాలు 2లో

## ఎమ్మెల్సీ పదవికి రాజీనామాపై అలక వీడిన జీవన్ రెడ్డి..




2లో

## బోనాలు పండుగ ఘనంగా చేద్దాం..

- మంత్రి కొండా సురేఖ, మంత్రి పొన్నం సమీక్ష.



2లో

# కోర్టులోనే కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేసిన సిబిఐ...

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించింది. దీంతో ట్రయల్ కోర్టు ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. ఈడీ సమర్పించిన ఆధారాలను ట్రయల్ కోర్టు పరిగణనలోకి తీసుకోవడంలో విఫలమైందని, బెయిల్ మంజూరులో నిర్ణయం తీసుకునేటప్పుడు సమగ్ర పరిశీలన చేయలేదని ఆక్షేపించింది. ఈ నేపథ్యంలో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ సర్వోన్నత న్యాయస్థానంలో కేజ్రీవాల్ పిటిషన్ వేశారు. అయితే హైకోర్టు నిర్ణయం వెలువడిన తరువాత దీనిపై విచారణ చేపడతామని స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు వెలువడడంతో బుధవారం దీనిపై విచారణ చేపట్టింది. అయితే ఈ పిటిషన్‌ను తాజాగా కేజ్రీవాల్ తరఫున న్యాయవాదులు వెనక్కు తీసుకున్నారు. పిటిషన్ ఉపసంహరించుకుంటామని కేజ్రీవాల్ కోరగా, అందుకు జస్టిస్ మనోజ్‌మిశ్రా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టిల ద్విసభ్య ధర్మాసనం అనుమతించింది. హైకోర్టు పూర్తిస్థాయి ఉత్తర్వులు, సిబిఐ అరెస్ట్ వంటి పరిణామాల నేపథ్యంలో సమగ్ర పిటిషన్ దాఖలు చేస్తామని కేజ్రీవాల్ తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ న్యాయస్థానానికి తెలిపారు. అయితే కేజ్రీవాల్ అరెస్ట్‌కు సీబీఐకి కోర్టు అనుమతివ్వడంపై ఆయన తరఫు న్యాయవాదులు తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఇది అత్యంత పక్షపాతంతో కూడిన చర్యగా వ్యాఖ్యానించారు. ఇప్పటికే కేజ్రీవాల్‌ను 9 గంటల పాటు ఏప్రిల్‌లో సిబిఐ ప్రశ్నించిందని, ఆయన తరఫు న్యాయవాది విక్రమ్ చౌదరి అన్నారు. ఈ కేసు ఆగస్టు2022 నుంచి పెండింగ్‌లో ఉంది.. నన్ను సాక్షిగా పిలిచారు.. నేను హాజరయ్యాను. తొమ్మిది గంటల పాటు విచారణ జరిగింది. అప్పటి నుంచి ఒక్క నోటీస్ కూడా సిబిఐ నుంచి రాలేదు. సాక్షి నుంచి నిందితుడిగా ఎలా మారారు. ఇది చాలా దారుణం అని మండిపడ్డారు. తన వాదన వినిపిస్తూ కేజ్రీవాల్ దురుద్దేశంతో కూడిన అనవసర అరోపణలు చేస్తున్నారని సిబిఐ పేర్కొంది.

# చొప్పదండి ఎంఎల్‌ఏ మేడిపల్లి సత్యంకు కెటిఆర్ పరామర్శ...



**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 26:** సతీమణి మరణంతో విషాదంలో ఉన్న చొప్పదండి ఎంఎల్‌ఏ మేడిపల్లి సత్యం కుటుంబాన్ని బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు పరామర్శించారు. బుధవారం ఆల్వాల్‌లోని ఎంఎల్ ఏ మేడిపల్లి సత్యం నివాసానికి చేరుకొని ఆయన సతీమణి రూపదేవి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఎంఎల్‌ఏ మేడిపల్లి సత్యంను ఓదార్చి ధైర్యం చెప్పారు. కెటిఆర్ వెంట కుత్బుల్లాపూర్ ఎంఎల్‌ఏ వివేక్, హుజురాబాద్ ఎంఎల్‌ఏ పాడి కౌశిక్ రెడ్డి, ఎంఎల్‌సి శంభిపూర్ రాజు,మాజీ ఎంఎల్‌ఏ బాల్క సుమన్, పార్టీ సీనియర్ నాయకులు ఉన్నారు.

# వానలే వానలు..

(మొదటి పేజీ తరువాయి)

వెల్లడించింది. 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.ఏపీలో కొన్నాళ్లు స్తబ్దుగా ఉన్న నైరుతి రుతుపవనాలు ప్రస్తుతం చురుకుగా మారాయి. మరో వైపు రాష్ట్రంపైకి దిగువ ట్రోపోస్పిరిక్ స్థాయిలో నైరుతి, పశ్చిమ గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రానున్న ఐదు రోజులు ఉత్తర, దక్షిణ కోస్తాంధ్రలలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ వెల్లడించింది.గురు, శుక్రవారాల్లో అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు, కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాయల సీమలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవవచ్చని పేర్కొంది. అదేసమయంలో గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతోపాటు కొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడతాయని వివరించింది.



# హైదరాబాద్- విజయవాడ హైవే విస్తరించాలి

(మొదటి పేజీ తరువాయి)

## రాజధానుల మధ్య రహదారి పనులు చేపట్టాలి..

హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 65) ని ఆరు వరుసలుగా విస్తరించాలని కేంద్రాన్ని కోరారు. 2 రాష్ట్రాల మధ్య కీలకమైన హైవేలో రోజుకు 60 వేలకుపైగా వాహనాలు వెళ్తుంటాయని.. రద్దీతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజనతో వాహన రద్దీ తగ్గిందని, సరైన ఆదాయం లేదంటూ కాంట్రాక్ట్ సంస్థ ఆరు వరుసల పనులు చేపట్టడం లేదని తెలిపారు. ఎన్‌హెచ్ఏఐ, కాంట్రాక్ట్ సంస్థ మధ్య వివాదాన్ని పరిష్కరించి ఈ రహదారి విస్తరణ చేపట్టాలని కోరారు.

## ఐకానిక్ బ్రిడ్జి.. ఎలివేటెడ్ కారిడార్

కల్వకుర్తి నుంచి కొల్లాపూర్- సోమశిల వయా కరివెన- నంద్యాల మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి 142 కి.మీ. పనులకు టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారని రేవంత్ రెడ్డి తెలిపారు. మిగిలిన 32 కి.మీ, ఐకానిక్ బ్రిడ్జికి టెండర్లు పిలిచారని, ఆ పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ హైవే పూర్తయితే హైదరాబాద్ వాసులకు తిరుపతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. కల్వకుర్తి- నంద్యాల రహదారి.. హైదరాబాద్- శ్రీశైలం రూట్లో రహదారిలో 67 కిలోమీటర్ వద్ద (కల్వకుర్తి) ప్రారంభమవుతుంది. హైదరాబాద్- కల్వకుర్తి వరకు ఉన్న రహదారిని రెండు వరుసల నుంచి 4 వరుసలుగా విస్తరించాలని విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి-కరివెన వరకు నేషనల్ హైవే పూర్తయ్యే లోపు హైదరాబాద్- కల్వకుర్తి రహదారిని 4 వరుసలుగా విస్తరించాలి. హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో ఉంది. అటవీశాఖ అనుమతులు లేక అక్కడ పనులు చేపట్టలేదని తెలిపారు. ఆమ్రాబాద్ ప్రాంతంలో 4 వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతులు కోరారు.

## మంథనికి జాతీయ రహదారి..

జాతీయ రహదారులలో మంథనికి చోటు దక్కలేదని, జగిత్యాల- పెద్దపల్లి- మంథని- కాటారం స్టేట్ హైవేను నేషనల్ హైవేగా ప్రకటించాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని రేవంత్ కోరారు. ఇది పూర్తయితే ఎన్‌హెచ్-565, ఎన్‌హెచ్- 353సీ అనుసంధానం అవుతాయి. తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రజలకు ఈజీగా ఉంటుంది. దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరం క్షేత్రానికి అనుసంధానత పెరుగుతుందని కేంద్ర మంత్రికి తెలంగాణ సీఎం వివరించారు.

# బోనాలు పండుగ ఘనంగా చెద్దాం..

**- మంత్రి కొండా సురేఖ మంత్రి పొన్నం సమీక్ష..**

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 26:** హైదరాబాద్ నగరంలో బోనాల పండుగ సందడి ప్రారంభం కానుంది. జూలై 7 నుంచి ఆషాడ బోనాలు ప్రారంభం కానుండగా.. ఈ మేరకు పలు ఆలయాల్లో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, ఈసారి బోనాల పండుగ ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసింది. కాగా, ఆషాఢ మాస బోనాల ఏర్పాట్లను దేవాదాయ ధర్మాదాయశాఖ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షించారు. హైదరాబాద్ బేగంపేటలోని హరిత ప్లాజాలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొండా సురేఖ మాట్లాడుతూ జులై 7 నుంచి 29 వరకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. బోనాల పండుగ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది కూడా లేజర్ షోలు




నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత్ రావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

## బోనాల షెడ్యూల్ ఇదే...

ఆషాఢంలో వచ్చే మొదటి ఆదివారం(జూలై 7)వ తేదీన హైదరాబాద్ నగరంలో బోనాల పండగ ప్రారంభమవుతుంది. మొదటగా గోల్కొండ శ్రీ ఎల్లమ్మ ఆలయంలో తొలిపూజ నిర్వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఆ తర్వాత సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి, లాల్ దర్వాజ మహంకాళి ఆలయంలో నెలరోజుల పాటూ ప్రతి గురువారం, ఆదివారం ప్రత్యేక పూజలు జరుగుతా యి. తిరిగి గోల్కొండ కోటలోనే చివరి రోజు పూజ నిర్వహిస్తారు. ఈ క్రతువుతో భాగ్యనగర బోనాల ఉత్సవాలు ముగుస్తాయి.

# ఎమ్మెల్సీ పదవికి రాజీనామాపై అలక వీడిన జీవన్ రెడ్డి..



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 26:** ఎమ్మెల్సీ పదవికి రాజీనామాపై జీవన్ రెడ్డి అలక వీడారు. కాంగ్రెస్ పార్టీనే ముఖ్యమని ఆయన తేల్చి చెప్పారు. మారుతున్న రాజకీయ పరిణామాలు, పరిస్థితుల కారణంగా కొన్ని నిర్ణయాలు తప్పవని చెప్పారు. మొదటి నుంచి పార్టీలో ఉన్నవారికి ప్రాధాన్యత, గౌరవం ఇస్తామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హామీ ఇచ్చారని జీవన్ రెడ్డి వెల్లడించారు. ఢిల్లీ తెలంగాణ భవన్ శబరి బ్లాక్‌లో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అనంతరం తన రాజీనామా నిర్ణయం వెనక్కి తీసుకుంటున్నట్లు ఎమ్మెల్సీ వెల్లడించారు. ఈ సమావేశంలోమంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో సమావేశం అనంతరం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.."కాంగ్రెస్ పార్టీలో చేరికలకు ఎప్పుడూ డోర్లు తెరిచే ఉంటాయి. పీసీసీ పదవీకాలం ముగింపు అంటూ ఏమీ లేదు. పీసీసీపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పార్టీలో మొదటినుంచి ఉన్నవారికి ప్రాధాన్యత తగ్గకుండా చూస్తాం. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేరిక వల్ల జీవన్ రెడ్డి అమర్యాదగా, అగౌరవంగా భావించారు. జీవన్ రెడ్డి పార్టీలో సీనియర్ నేత, ఆయణ్ని కించపరచడం మా ఉద్దేశం కాదు. ఆయనకు ఎప్పుడూ తగిన ప్రాధాన్యత ఉంటుంది" అని ఆమె చెప్పారు.

# ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలి: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**తొలి అక్షరం/కౌటాల, జూన్ 26:** మండలంలోని తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టు నిర్మించాలని, ప్రాణహిత పరివాహక ప్రాంతంలో ఉన్న ఎనిమిది లిఫ్టు ఇరిగేషన్లకు మరమ్మతులు చేపట్టాలని బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం సాండ్‌గాం, వీర్దం డి, గుండాయిపేట, తుమ్మిడిహెట్టి ఎత్తిపోతల పథ కాలను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 2006లో ప్రాణహిత నది ఒడ్డున సాండ్‌గాంతోపాటు వీర్దండి, గుండాయిపేట, తుమ్మిడిహెట్టి ఇతర ప్రాంతాల్లో ఎనిమిది లిఫ్టు ఇరిగేషన్‌లను నిర్మించారన్నారు. అందులో ఒక్కటి కూడా పనిచేయడం లేదన్నారు. దీంతో ఈప్రాంత రైతులు చుట్టు నీళ్లుఉన్నా వర్షంపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. ఒక్క సాండ్‌గాం లిఫ్టుఇరిగేషన్ కింద అయిదువేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. లిఫ్టుఇరిగేషన్‌ల మోటార్లు చెడిపోయి అయిదేళ్లు గడుస్తుందని, వాటిని మరమ్మ తులు చేయక, కొత్త మోటారు పెట్టక నాలుగైదు సంవత్సరాలు గడుస్తోందన్నారు. లిఫ్టు ఇరిగేషన్ మర మ్మతులకు కావాల్సిన సగం ఖర్చులను రైతులు భరించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఉత్తంకుమార్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి ఫామ్‌హౌజ్‌లో ఒక్క రోజు చేసుకునే విందు ఖర్చుతో ఈ లిఫ్టు ఇరిగేషన్‌లు మరమ్మతు చేయవచ్చన్నారు. పాలకులు రైతుల కోపానికి భస్మం అయిపోతా రని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఈ ప్రాంతరైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. లిఫ్టుఇరిగేషన్‌లకు మరమ్మతులు చేయించకపోతే పార్టీలకు అతీతంగారైతులతో కలిసి పెద్దఎత్తున ధర్నాకు దిగుతామన్నారు. ఆయనవెంట నాయకులు శంకర్, రాజ్‌కుమార్,శ్యాంరావు,మంగేష్,బండు తదితరులున్నారు.

# వేల కోట్ల నిధులు నీటిపాలు చేశారు..

**- మేడిగడ్డ సరికాదని చెప్పినా వినలేదు.. డిజైన్‌కు అనుగుణంగా సాగని నిర్మాణం**

**- తెలంగాణ జనసమితి నేత కోదండరామ్ వెల్లడి**

**తొలి అక్షరం/హైదరాబాద్, జూన్ 26:** మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు కట్టడం మంచిది కాదని చెప్పినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రీ ఇంజినీరింగ్‌కు ముందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సుజల స్రవంతి పేరుతో ప్రారంభించారు. మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు సరికాదని చెప్పినా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణానికి సిద్ధమైంది. ఆర్థికపరమైన అంశాల్లో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని క్యాట్ చెప్పింది. మేడిగడ్డ డిజైన్ ఒకటైతే.. నిర్మాణం మరో రకంగా చేయడంతో కుంగిపోయింది. ప్రాజెక్టు నిర్మాణ మెటీరియల్ సక్రమంగా లేదు, నిర్వహణ కూడా సరిగా లేదని డ్యాం సేఫ్టీ అధికారులు చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి కాలువల ద్వారా నీరు తీసుకురాగలిగితే గతంలో ఖర్చు చేసిన నిధులకు సార్థకత దక్కుతుంది. తుమ్మిడిహట్టిని పరిశీలించాలని ప్రభుత్వం, కమిషన్‌ను కోరాం. ఇంజినీర్ల సూచనలను గత ప్రభుత్వం బేఖాతరు చేసింది. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతికి పాల్పడిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి. విచారణ కమిషన్ వేయాలని కోరిందే భారాస. కమిషన్ వేస్తే వాస్తవాలు బయటకు వస్తాయని అసెంబ్లీలో ఆ పార్టీ కోరింది. ప్రజల సొమ్మును ఏ ప్రభుత్వమైనా బాధ్యతగా ఖర్చు చేయాలి. విచారణ కమిటీని రద్దు చేయించి..వాస్తవాలు బయటకు రాకుండా చేయాలని చూస్తున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ తమపైన ఉన్న కేసులను ఎత్తివేయాలని కోరడం బాధ్యతారాహిత్యం. భారాస పాలనలో మాపై నమోదు చేసిన కేసులు ఎత్తివేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరుతున్నా. బొగ్గు గనులను వేలం వేయడమంటే అది ప్రైవేటీకరణకు దారి తీస్తుంది. బొగ్గు గనులను సింగరేణికే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా అని కోదండరాం తెలిపారు.



## అంతర్జాతీయ మారకద్రవ్యాలు హానికరం ప్రిన్సిపల్ డా.కవిత



తొలి అక్షరం/మరిపెడ,జూన్26: మరిపెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు మారకద్రవ్యాల వినియోగం ద్వారా వచ్చే అనార్థాలను గురించి విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.కవిత అవగాహన కల్పించారు.విద్యార్థులకు వ్యాసరచన వకృత్వం పోటీలను నిర్వహించారు.అదేవిధంగా విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. అంతర్జాతీయ భారత ద్రవ్యాల నివారణ దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఆంటీ డ్రగ్ కమిటీ, అధ్యాపకులు,ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గృహజ్యోతిలో జీరో బిల్లు పొందని వారు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎండిఓ శ్రీనివాస్ - విద్యుత్ శాఖ డి ఈ మధుసూదన్**



తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్26: జీరో బిల్లు పొందని విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి డిఈ మధుసూదన్ తెలిపారు.బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన గృహజ్యోతి పథకము కౌంటర్ జీరో బిల్ రాని వారికి తప్పులను సరి చేయుటను పరిశీలించడం జరిగినది. విద్యుత్ వినియోగదారులు గృహజ్యోతిలో జీరో బిల్ అమలు కాని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలిపారు.ప్రతి ఒక్కరూ గృహ జ్యోతి జీరోబిల్లు పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఏఈ పాండు నాయక్ పాల్గొన్నారు.

## పంట వివరాలు పరిశీలన జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు



తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్26: న్యూస్పంట వివరాల పరిశీల కోసం వచ్చిన జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు బుధవారం మండలంలోని పెద్దనాగారం గ్రామం రెవెన్యూ శివారులోని పంటల వివరాల నమోదు పరిశీలన కోసం వచ్చిన జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతము ఈ వానాకాలం ప్రత్తి,పెసర పంటల వివరాల నమోదు కార్యక్రమం మొదలుపెట్టాలని సూచించడం జరిగింది.ప్రతి రైతు పంటల వివరాలు నమోదు కోవడం ద్వారా పంట దిగుబడులు అమ్ముకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.కావున ప్రతి రైతు సోదరులు పంటల వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజు ఖాన్,ఏఈఓ లు రామకృష్ణ,కరిష్మా తదితరులు రైతులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి: వైద్యాధికారి సురేష్

తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్26: మాదకద్రవ్యారవకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ అన్నారు.ఇంటర్నేషనల్ డే ఎగనిస్ట్ ఎబ్యూజ్ అండ్ ఇల్లిసిట్ టాఫిక్ పురస్కరించుకొని ఇనుగుర్తిలో బుధవారం ప్లకార్డులు ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. డ్రగ్స్ ఏ కారణం చేతనైనా ఒకసారి తీసుకుంటే వ్యసనంగా మారి ఆరోగ్యంతో పాటు జీవితాలు పాడైపోతాయని, వాటి జోలికి వెళ్ళొద్దన్నారు.గతవారం నులిపు రుగుల నివారణ కోసం టాబ్లెట్లు వేసుకోని బాల,బాలికలు నేడు మాపప్ డే స్థానిక పీహెచ్సీలో ఆల్బెండజోల్ మాత్రలు వేసుకో వచ్చని, వైద్య సిబ్బంది ఆశా లు సైతం వెళ్లి వేయనున్నట్లు తెలిపారు. ఎన్సీడీ స్టాఫ్ నర్స్ సంధ్య,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఆయుష్ ఫార్మసిస్ట్ సంజయ్, ఏఎన్ఎం కవిత,ఆశాలు,రాధ,లలిత,మంజుల,రమలు పాల్గొన్నారు.



# డోర్నకల్ ఎమ్మెల్యేకి మంత్రి పదవి ఇవ్వాలి

**- కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు సుమన్ నాయక్**

**- రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీతో రైతులకు ఎంతో మేలు**

తొలి అక్షరం/మరిపెడ,జూన్26: మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం కి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమన్ నాయక్ మాట్లాడుతూ...డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కి మంత్రి పదవి కేటాయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ డిమాండ్ చేశారు.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ కొలిక్కి వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతులకు 2 లక్షలు రుణమాఫీ తూచా తప్పకుండా చేస్తాం అని ప్రకటించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారనీ,రుణమాఫీ రైతులకు ఎంతో మేలు అని అన్నారు.డిసెంబర్ 12,2018 నుంచి డిసెంబర్ 9,2023 మధ్య ఐదేళ్ల కాలంలో రైతులు తీసుకున్న రుణాలు మాఫీ చేయాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించిందని అన్నారు.ఆగస్టు15, 2024 లోపు 48 లక్షల మంది రైతుల రుణాలను సుమారు రూ31 వేల కోట్ల తో రుణమాఫీ చేయడానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజల తరఫున మరిపెడ మండల రైతాంగం పక్షాన కాంగ్రెస్ పార్టీ తరఫున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వర్గానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.




## రుణమాఫీ నిర్ణయం చారిత్రాత్మకం

**- ఇచ్చిన మాట నిలపెట్టుకోవడం కాంగ్రెస్స్ నైజం**

**- జిల్లా కాంగ్రెస్స్ సీనియర్ నాయకులు రాస వెంకట్ రెడ్డి**

తొలి అక్షరం/నెల్లికుదురు,జూన్26: రైతులకు 2 లక్షలు రుణమాఫీ ఏకకాలంలో చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాస వెంకట్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో ఋుణ మాఫీ ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమమార్క ఏకకాలంలో రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక లక్ష రూపాయలను 6 విడుతలుగా అసంపూర్తిగా కేసిఆర్ కేవలం 11,930 కోట్ల మాత్రమే చేశారని గుర్తుచేశారు.పదేళ్ళ బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేసిందని ఋుణ మాఫిపై మంత్రివర్గ సమావేశం ఈ నిర్ణయం తీసుకోవడం చాల సంతోషకరమని అన్నారు.రుణ మాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు మాజీ మంత్రి హరీష్ రావు సిద్ధంగా ఉండాలని అన్నారు.రైతులకు పెద్ద పీట వేస్తూ ముందుకు వెళుతుందని బిఆర్ఎస్ పార్టీని గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బండకేసీ బాదిన బుద్దిలేకుండ ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న ప్రభుత్వం పై విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు.



# భూదాన్ భూమి సాగు నిలిపి వేయాలి

**- కోర్టు ఆదేశాలు వచ్చేవరకు భూమిపై ప్రభుత్వ బోర్డు నెలకొల్పాలి - భూదాన్ భూములను తమకే కేటాయించాలి - హరిజన,బహుజన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలి - తహశీల్దారు కలిసిన భూమి లేని నిర్వాసితులు - పంపిణీ కార్యక్రామాన్ని వెంటనే చెప్పట్టాలని కోరిన పేదలు - తదుపరి చర్యలు చెపట్టనున్నట్లు అధికారులు వెల్లడి**

తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్26: చిన్న గూడూరు మండల కేంద్రంలోని భూదాన్ భూమి సాగును వెంటనే నిలిపివేయాలని చిన్న గూడూరు గ్రామస్తులు అన్నారు.ఈ సందర్భంగా బుధవారం తాహసిల్దార్ కార్యాలయంలో గ్రామస్తులు తాహసిల్దార్ కు వినతిపత్రాన్ని అందించారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ...భూదానోద్యమంలో భాగంగా చిన్న గూడూరు లో ప్రభుత్వానికి భూదాన్ బోర్డుకు సదరు భూముల ప్రతి జత చిన్నగూడూరు తాహసిల్దార్ కార్యాలయానికి కొన్ని సంవత్సరాల క్రితం చేరిందన్నారు.అధికారులు కైవసం చేసుకోకపోగా అలసత్వం ప్రదర్శిస్తూ వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అయితే కోర్టు పరిధిలో ఉన్న భూదాన్ భూమిని తక్షణమే సాగు నిలిపివేయాలని అంతే కాకుండా ఉన్నతాధి కారులు పర్యవేక్షించి విచారణ చేపట్టి నిరుపేదలైన తమకు ఇప్పించవల సిందిగా కోరారు. గవర్నమెంట్ బోర్డు ఏర్పాటు చేసి కోర్టు ఆదేశాలు వచ్చేవరకు సాగు చేయవద్దు అని కోరారు. వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న,దుండి నాగన్న,పిల్లి పవన్,నమ రాజు,నర్సయ్య,మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సమయపాలన విషయ బోధనలో మీకు సరిలేరు

**- ఘన హెచ్ఎం శ్రీనివాస్ పదవీ విరమణ ఉత్సవం**

తొలి అక్షరం/ఇనుగుర్తి,జూన్26: సమయపాలన ఉపాధ్యాయులుగా విషయ బోధనలో మీకు సరిలేరు అని నోడల్ ఆఫీసర్ కేశవరావు,విశ్రాంత ఉపాధ్యాయులు పంజాల సోమ నరసయ్య గౌడ్ అన్నారు.మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన స్వర్గీయ పోస్ట్ మాస్టర్ కొయ్యడి సాయిలు-రామ తార కుమారుడు శ్రీనివాస్ గౌడ్ స్కూల్ అసిస్టెంట్, పీజీహెచ్ఎంగా 30 సంల కు పైగా సేవలందించారు.ములుగు జిల్లా మండలం బీరెల్లి హై స్కూల్లో బుధవారం రిటైర్మెంట్ వేడుక నిర్వహించారు. పూలమాలలు,శాలువాలు,ప్రశంసా పత్రాలు ప్రజెంటేషన్ లతో పీజీహెచ్ఎం శ్రీనివాస్-జ్యోతి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్రమశిక్షణకు మారుపేరైన శ్రీనివాస్ వేలాదిమందికి చదువుతోపాటు సామాజిక విజ్ఞానాన్ని అందించిన మహనీయుడని కొనియాడారు.హెచ్ ఎం శ్రీనివాస్ స్వగ్రామం నుంచి రిటైర్డ్ టీచర్ పంజాల సోమన్నరసయ్య గౌడ్,ఆర్టీసీ డ్రైవర్ కొయ్యడి యాకాంతం గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ గౌడ్, సమాజసేవకులు,గాయత్రీ గ్రానైట్స్ గ్రూప్ ఆఫ్ సంస్థల ప్రతినిధి కొయ్యడి శ్రీనివాస్ గౌడ్,కానిస్టేబుల్ మేరుగు సోమ నరసయ్య గౌడ్,పెద్ద గౌడు బైరు రాజేష్ గౌడ్,నల మాస యాకన్న గౌడ్,తదితరులు తరలి వెళ్లారు.



## త్వరలో సర్వీస్ రోడ్,అండర్ గ్రౌండ్ పాసేజ్,డ్రైనేజీ నిర్మాణం: ఎమ్మెల్యే బిఎల్ఆర్

తొలి అక్షరం/మిర్యాలగూడ,జూన్26: వేములపల్లి మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గత కొన్ని నెలలుగా ఎంతో కృషి చేస్తూ అధికారులకు సూచనలు చేస్తూ ఉన్నారు.ఈ విషయమై ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి తెలియజేయడంతో వారు సానుకూలంగా స్పందించి వేములపల్లి మండల కేంద్రంలో ప్రమాదాలు జరుగు రెండు ప్రమాదకరమైన జంక్షన్స్ గుర్తించి. ఈరోజు ఆర్ అండ్ బి ఈఎన్సి తో ఎన్హెచ్ఏఐ,ఆర్డీవో, డీఎస్పీ,ఎమ్మార్వో ఇతర ఉన్నతాధికారులతో కలిసి వేములపల్లి లో సర్వీస్ రోడ్డు, డ్రైనేజీ వేములపల్లి క్యాంపు నందు ప్రజలు రోడ్డు దాటేందుకు ఇబ్బంది పడుతూ ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి అక్కడ అండర్ గ్రౌండ్ పాసెంజర్ నిర్మాణం చేయాలని నిర్ణయించినందుకు ఎమ్మెల్యేకు ఎంపీపీ పుట్టల సునీత కృపాయ కృతజ్ఞతలు తెలిపారు.





# పోలీస్ వారి ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి రహిత నిర్మూలన ర్యాలీ

**- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్**










**తొలి అక్షరం/మిర్యాలగూడ,జూన్26:** మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన ర్యాలిని జెండా ఊపి ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని 2 టౌన్ స్టేషన్ వరకు ర్యాలీ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...తెలంగాణలో రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏర్పాటు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.అలాగే మన మిర్యాలగూడ నియోజకవర్గంలో గత కొద్ది సంవత్సరాలుగా గంజాయి, డ్రగ్స్ లాంటి మారక ద్రవ్యల వ్యసనాలకు ఎంతో మంది యువత బానిసలుగా మారి వారి జీతంతో పాటు వారి కుటుంబ సభ్యుల జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు.కానీ ఇకపై అలాంటి పరిస్థితి ముందు ముందు ఉండకుండా మిర్యాలగూడ నియోజకవర్గం గంజాయి, డ్రగ్స్ రహిత నియోజకవర్గంగా తీర్చి దిద్దాలని మేము బలంగా నిర్ణయించుకున్నాం.గంజాయి,డ్రగ్స్ నీ పూర్తిగా నిర్మూలన చేసేందుకు పోలీస్ సిబ్బంది కూడా సీక్రెట్ సెర్చింగ్ చేస్తూ దాదాపు ఈ రెండు నెలల లోనే ఎంతో మంది డ్రగ్స్,గంజాయి వ్యాపారం చేసే వారిని సేవించే వారిని పట్టుకోవడం జరిగింది.పోలీస్ అధికారుల కృషికి వారిని అభినందిస్తున్నాము ఇదే విధంగా పనిచేస్తూ డ్రగ్స్,గంజాయిని పూర్తిగా నిర్మూలన చేయాలని పోలీస్ అధికారులను కోరారు.అలాగే ముఖ్యంగా ఈ మారకద్రవ్యాల వ్యసనాలకు బానిసలు అవుతున్న యువకుల తల్లి తండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరిస్తూ వారి పిల్లల అలవాట్లపై శ్రద్ధ వహిస్తూ వారిని ఒక దారిలో పెట్టాల్సిన అవసరం చాలా ఉంది. అలాగే ఈ గంజాయి,డ్రగ్స్ సేవించే వారి, వ్యాపారం చేసే వారి వివరాలు ఎవరికి తెలిసినా వెంటనే పోలీస్ వారికి ఇన్ఫర్మేషన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము అని అన్నారు.అదేవిధంగా ప్రతీ పాఠశాలలో కాలేజీలో ఉదయం ప్రార్థన సమయంలో ఈ మారక ద్రవ్యాల నిర్మూలనపై కొద్దిసేపు పిల్లలకు అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. పోలీస్ అధికారులు,సుశ్రుత గ్రామీణ వైద్య సంఘ నాయకులు మునీర్,బంధన కంటి ద్రోణాచారి, లక్ష్మణ్, రమేష్, రవి,విద్యార్థులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకి తలమానికంగా జడ్పీ భవనాన్ని తీర్చుదిద్దుతాం

**- జిల్లా పరిషత్తు కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్**



**తొలి అక్షరం/వికారాబాద్,జూన్ 26 :** వికారాబాద్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ భవనాన్ని అన్ని హంగులతో తెలంగాణ రాష్ట్రంలోనే తలమానికంగా తీర్చిదిద్దుతామని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు.కలెక్టరేట్ సమీపంలో రూ.5 కోట్లతో నిర్మించిన జిల్లా ప్రజా పరిషత్ కొత్త భవనాన్ని ఆయన బుధవారం జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మహేందర్‌రెడ్డి, కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, కాలె యాదయ్య, మునిసిపల్ చైర్‌పర్సన్ మంజుల, జడ్పీ సీఈవో సుధీర్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోనే మంచి ఎలివేషన్ ఉన్న జడ్పీ భవనం వికారాబాద్‌దే కావడం విశేషమన్నారు. గత ప్రభుత్వం జడ్పీ భవన నిర్మాణానికి రూ.10 కోట్లు ఇస్తామని చెప్పి కాగితం ఇచ్చారే తప్ప నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. జడ్పీటీసీలకు నిధుల కేటాయింపు జరగక నారాజ్‌లో ఉన్నారని, జడ్పీటీసీలు చేసిన పనులకు సంబంధించి రూ.5, 6 కోట్ల వరకు బిల్లులు రావాల్సి ఉందని, కలెక్టర్ చొరవ తీసుకుని ఆ బిల్లులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాట్లాడుతూ, జడ్పీ భవనం స్థానిక సంస్థలకు దేవాలయం వంటిదన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 14 మంది ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు పత్రాలు జారీ చేస్తున్నామని చెప్పారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ, కొత్త జిల్లాల్లో జడ్పీ భవన నిర్మాణం జరిగింది రాష్ట్రంలో వికారాబాద్‌లోనేనని అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా కావాలనే 50 ఏళ్ల ఆకాంక్షను సాకారం చేసింది కేసీఆరేనన్నారు. ప్రభుత్వం, జడ్పీ చైర్‌పర్సన్ ఒకే పార్టీకి చెందిన వారుండగా ఇంత హడావిడిగా కాకుండా పనులు పూర్తయిన తరవాత ప్రారంభించాల్సిందని చెప్పారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి జడ్పీ వేదికన్నారు. అంతకు ముందు జడ్పీ చైర్‌పర్సన్, సీఈవో ఛాంబర్లను స్పీకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ చిగుళ్ల పల్లి మంజుల, జడ్పీటీసీలు సంతోష, ధారాసింగ్, శ్రీనివాసరెడ్డి, ఎంపీపీలు అనసూయ, శ్రీనివాసరెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ఆ కాగితంలో ఏముందో చెప్పలేదు: : ఎమ్మెల్యే కాలే యాదయ్య**

స్పీకర్ ప్రసంగం అనంతరం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మైక్ తీసుకుని... గత ప్రభుత్వం కాగితం మాత్రమే ఇచ్చిందని అంటున్నారు. వచ్చిన కాగితం గురించి, ఆ కాగితంలో ఏముందనేది మాకందరికి చెప్పి ఉంటే మాతో అయినంత వరకు మేమూ తిప్పలు పడేవాళమన్నారు. ఇప్పటి వరకు జడ్పీటీసీలకు రావాల్సిన నిధులు ఇవ్వకుండా మీరు చేశారు. ఇంత చేసి కూడా మీరు మాకు ప్రభుత్వం ఇవ్వలేదంటున్నారు. ప్రభుత్వం నుంచి తీసుకునే నిధులను ర్యాటిడిఫికేషన్ చేసుకుని మళ్లీ ఆ నిధులు జమ చేసుకునే అధికారం కలెక్టర్‌కు, జడ్పీ చైర్‌పర్సన్‌కు ఉంది. కాగితం ఏందో మీరే రాసుకున్నారు. మీరే కాంట్రాక్టు చేసుకున్నారంటూ యాదయ్య వ్యాఖ్యానించడంతో వేదికపై ఉన్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి జోక్యం చేసుకుని.. ఏమి రాసింద్రు.. ఎవరు రాసింద్రు.. ఏమో రాసింద్రు... ఏం రాసిన... నీ ఇంటిదా.. నా ఇంటిదా అంటూ యాదయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నా ఇంటిదని చెప్పానా...? కాగితం కాగితం అంటూ మాట్లాడిన ందుకు అంటున్నా... నేను ఉన్నదే మాట్లాడుతున్నానంటూ యాదయ్య పేర్కొనడంతో వాతావరణం మరింత వేడెక్కేలా చేసింది. స్పీకర్ మాట్లాడిన తర్వాత నీవు మాట్లాడొద్దంటూ మహేందర్‌రెడ్డి యాదయ్యను నిలువరించే ప్రయత్నం చేయగా, నా పేరు తీసుకున్నందుకు మాట్లాడుతున్నా.. స్పీకర్ అనుమతి తీసుకునే మాట్లాడుతున్నానంటూ అంటూ యాదయ్య సమాధానమిచ్చారు. మహేందర్‌రెడ్డి, యాదయ్యల మధ్య మాటామాటా పెరగడంతో స్పీకర్ ప్రసాద్‌కుమార్ జోక్యం చేసుకుని నేను రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధ్యత తీసుకుని పూర్తి చేసేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం అందరూ కలిసి జడ్పీ భవనంలోకి వెళ్లగా కాలే యాదయ్య మాత్రం అక్కడి నుంచి తన వాహనంలో వెళ్లిపోయారు.

**జడ్పీ ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ జడ్పీటీసీలు, ఎంపీపీలు దూరం..**

ఇదిలా ఉంటే, జడ్పీ కార్యాలయం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్‌తో బీఆర్ఎసకు చెందిన జడ్పీటీసీలు, ఎంపీపీలు దూరంగా ఉన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డిపై అవిశ్వాసం ప్రకటిస్తూ బీఆర్ఎస్ జడ్పీటీసీలు నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే. జడ్పీ చైర్‌పర్సన్ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ జడ్పీటీసీలు, ఎంపీపీలు జడ్పీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామని జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్ ఆంధ్రజ్యోతితో చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీలు మాత్రమే హాజరయ్యారు.

# ఏపీలో గంజాయి సాగు, రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక ప్రణాళిక : డీజీపీ



**తొలి అక్షరం/అమరావతి,జూన్ 26:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వందరోజుల ప్రణాళికను తయారు చేసుకుని రాష్ట్రంలో గంజాయిసాగు, రవాణాలను అరికడతామని డీజీపీ ద్వారకా తిరుమల రావు వెల్లడించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.గతంలో తీవ్రవాదం, ఎర్రచందనం మాఫియాను అదుపు చేశామ ని పేర్కొన్నారు. గంజాయి సాగును అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని , గంజాయి రవాణాపై అన్ని మార్గాల్లో నిఘా పెడుతామని తెలిపారు. రాష్ట్రంలో వ్యవస్థీకృత నేరాల కట్టడికి చర్యలు తీసుకుంటామని వివరించారు. గంజాయికి అలవాటు పడితే ఎంత ప్రభావం పడుతుందో అంతకంటే ఎక్కువగా యువకులు, విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంకరంగా మారుతుందని అన్నారు. డ్రగ్స్ వినియోగించి క్రీడాకారులు, సెలబ్రిటీస్ జీవితాలు కోల్పోయ్యారని గుర్తు చేశారు. చిన్నారులు కూడా డ్రగ్స్‌కు బానిస కావడం విచారకరమని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర హెూం మంత్రి వంగలపుడి అనిత విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దేశంలో గంజాయి, డ్రగ్స్ ఎక్కడా దొరికినా ఆ మూలాలు విశాఖపట్నంలో ఉండడం బాధాకరమని అన్నారు. గంజాయిని పూర్తిగా అరికట్టడానికి వందరోజుల ప్రత్యేక ప్రణాళికను తయారుచేస్తామని పేర్కొన్నారు.

## తాడిచెట్టు పైనుండి జారిపడి గీతా కార్మికుడికి గాయాలు పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర



**తొలి అక్షరం/భూపాలపల్లి, జూన్ 26:** కమలాపురం గ్రామం ప్రమాదవశాత్తు ఇటీవల తాడిచెట్టు పై నుండి జారిపడి గీత కార్మికుడు బుర్ర శంకర్ గౌడ్ గాయాలు కాగా చికిత్స అనంత రం.. తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న శంకర్ గౌడ్ ను పరామర్శించి మనోధైర్యాన్ని అందించిన భూపాలపల్లి శాసనసభ్యులు వీరి వెంట మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో మరణించిన కవిత మృతదేహానికి నివాళులర్పించిన టిపిసిసి సభ్యులు మల్లాడి రామ్ రెడ్డి



**తొలి అక్షరం/వెంకటాపురం(రామప్ప), జూన్ 26:** నారాయణపురం గ్రామానికి చెందిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడి దొంతరపోయిన కుమార్-కవిత దంపతులిద్దరూ జూన్ 24 తేదీన మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో తన కూతురు పై చదువుల కొరకై వెళ్లి చేర్పించి తిరిగి వస్తుండగా తన భార్య కవిత గుండెపోటుతో మరణించాగా. ఇది తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, టిపిసిసి సభ్యులు మల్లాడి రామ్ రెడ్డి వారి నివాసానికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మరియు మంత్రివర్యులు సీతక్క అన్ని విధాలుగా ఆదుకొని అండగా ఉంటారని కుమార్ కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం కల్పించారు. వీరి వెంట మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడు వీరేష్ నాయక్, వీరితోపాటు మామిళ్ల రాజు, కోడూరి రమేష్, అంగజాల వెంకటస్వామి,జీడి రాజు, సామర్ల ఐలయ్య, కన్న మహేందర్, సుమన్, కట్ట కోళ్ల వెంకటేష్, సదానందం, ఎంపిటిసి దశరథం, సీనియర్ నాయకులు బండ్ల రాజయ్య, ముడిగే ఐలయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ఆఫీస్‌లో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్...**

**తొలి అక్షరం/భూపాలపల్లి, జూన్ 26:** టేకుమట్ల మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడం మూలంగా టేకుమట్ల మండల ప్రజలు చిట్యాల మొగుళ్లపల్లి పోయి ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ కార్డు అఫ్ డేట్ చేయాలన్న ఆధార్ కార్డులో డేటాఫ్ బర్త్ తప్పు పడిన పేరు తప్పు పడిన ప్రజలు ఇతర మండలాలకు ఎన్నో వ్యయ ప్రయాసలకు అక్కడా పని కాక పట్టణాలకు వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నారు టేకుమట్ల మండలానికి ఆధార్ కేంద్రం మంజూరైన ఇప్పటివరకు ప్రారంభించడం లేదు టేకుమట్ల మండలం కేంద్రంలో తక్షణమే ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఉన్నటువంటి మీసేవ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు.మండల కేంద్రంలోమీసేవ చుట్టూ ప్రజలు అలసిపోతా ఉన్నారు. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది వారు స్పందించి ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టి ప్రజలకు సర్వీస్ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న మీసేవ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.



# భారత్‌కు తాలిబన్ల ధన్యవాదాలు!..
# అన్నీ తామై నడిపించిన వీరులు వీరే



క్రికెట్ వర్గాల్లో ఎక్కడ చూసినా అఫ్గనిస్తాన్ జట్టు గురించే చర్చ. అసాధారణ ఆట తీరుతో రషీద్ ఖాన్ బృందం టీ20 వరల్డ్‌కప్-2024లో సెమీస్ చేరిన విధానం నిజంగా ఓ అద్భుతం లాంటిదే.న్యూజిలాండ్‌పై భారీ విజయం మొదలు.. ఆస్ట్రేలియాను ఓడించడం దా?కా.. సంచలన ప్రదర్శనతో అఫ్గన్ ఇక్కడిదాకా చేరుకున్న తీరు అమోఘం. గత ఎడిషన్‌లో కనీసం ఒక్క మ్యాచ్ కూడా గెలవని జట్టు ఈసారి ఏకంగా టాప్-4లో నిలవడం అంటే మామూలు విషయం కాదు.గత కొన్నేళ్లుగా సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న అఫ్గన్లకు రషీద్ బృందం సాధించిన విజయం కొత్త ఊపిరిలూదింది. కష్టాలన్నీ మర్చిపోయి వీధుల్లోకి వచ్చి మరీ ప్రజలు తమ సంతోషాన్ని పంచుకోవడం ఇందుకు నిదర్శనం.ఈ క్రమంలో అఅఫ్గన్ క్రికెట్ ఎదుగుదులలో తోడ్పాడు అందించిన భారత్‌కు తాలిబన్ రాజకీయ కార్యాలయ అధినేత సుహైల్ ఖాన్ ధన్యవాదాలు చెప్పడం విశేషం.ఇక అఫ్గన్ ప్రయాణం ఇక్కడి దాకా సాగడంలో కీలక పాత్ర పోషించిన ముఖ్యమైన వ్యక్తులకు కూడా తాలిబన్ నేతలు, అఫ్గన్ ప్రజలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఆ ముఖ్యులు ఎవరంటే..రషీద్ ఖాన్ కెప్టెన్‌గా జట్టుకు అన్నీ తానే, అంతటా తానే అయి నడిపిస్తున్నాడు. తన పదునైన లెగ్‌స్పిన్‌తో టోర్నీలో 16 వికెట్లు పడగొట్టిన రషీద్... బ్యాటింగ్‌లోనూ మెరుపులతో తన పాత్ర పోషించాడు.బంగ్లాతో మ్యాచ్‌లో అతని మూడు సిక్సర్లే చివరకు కీలకంగా మారాయి. ఆసీస్‌తో మ్యాచ్‌లో బౌలర్లను మార్చిన తీరులో అతని నాయకత్వ సామర్థ్యం కూడా కనిపించింది. 25 ఏళ్ల రషీద్ ఇప్పటి వరకు 92 టి20లు ఆడి 152 వికెట్లు తీయడంతోపాటు 452 పరుగుల సాధిం చాడు. రహ్మనుల్లా గుర్బాజ్ ఓపెనర్‌గా అతని దూకుడైన ఆట జట్టుకు మంచి ఆరంభాలను అందించి విజయానికి బాటలు వేసింది. 281 పరుగులతో ప్రస్తుతం టోర్నీ టాప్ స్కోరర్‌గా ఉన్నాడు.ముఖ్యంగా కోల్‌కతా నైట్‌రైడర్స్ తరఫున ఐపీఎల్ అనుభవంతో ఇటీవల అతని బ్యాటింగ్ మరింత పదునెక్కింది. 22 ఏళ్ల గుర్బాజ్ ఇప్పటి వరకు 62 టి20లు ఆడి 1657 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 10 అర్ధ సెంచరీలు ఉన్నాయి.నవీన్ ఉల్ హక్ ప్రధాన పేసర్‌గా జట్టుకు కీలక సమయాల్లో వికెట్లు అందించి పైచేయి సాధించేలా చేశాడు. టోర్నీలో 13 వికెట్లు తీసిన అతను బంగ్లాదేశ్‌పై ఆరంభంలో తీసిన 2 వికెట్లే విజయానికి బాటలు వేశాయి.ట్రవిస్ హెడ్‌ను క్లీన్‘చిల్డ్ చేసిన అతని అవుట్‌స్వింగర్ టోర్నీకే హైలైట్‌గా నిలిచింది. 24 ఏళ్ల నవీన్ 44 టి20లు ఆడి 59 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పలు ఫ్రాంచైజీ లీగ్‌లలో రెగ్యులర్‌గా ఆడుతున్నాడు.‘మీరు బాగా ఆడితే గెలిస్తే చాలు...అదే నాకు ఫీజు, పారితోషకం’ - అజయ్ జడేజా (వన్డే వరల్డ్ కప్‌లో టీమ్‌కు మెంటార్‌గా పని చేసిన జడేజా అఫ్గాన్ బోర్డునుంచి ఒక్క రూపాయి కూడా తీసుకునేందుకు నిరాకరించాడు)డ్వేన్ బ్రేవో (బౌలింగ్ కన్సల్టెంట్): 573 టి20 మ్యాచ్‌లు, 625 వికెట్లతో అపార అనుభవం ఉన్న విండీస్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రేవోను ఈ టోర్నీ కోసం అఫ్గాన్ బౌలింగ్ కన్సల్టెంట్‌గా నియమించుకుంది. అతడి నియామకాన్ని జట్టు సమర్థంగా వాడుకుంది. ముఖ్యంగా అఫ్గాన్ పేసర్ల బౌలింగ్‌లో ఆ తేడా కనిపించింది. టి20ల్లో స్లో బంతులను వాడే విషయంలో బ్రేవో సూచనలు, వ్యూహాలు అద్భుతంగా పని చేశాయి.జొనాథన్ ట్రాట్: ఇంగ్లండ్ మాజీ ఆటగాడైన ట్రాట్ హెడ్ కోచ్‌గా జట్టు పురోగతిలో కీలక పాత్ర పోషించాడు. జూలై 2022 నుంచి అతను కోచ్‌గా కొనసాగుతున్నాడు. గత ఏడాదే పదవీ కాలం పూర్తయినా మళ్లీ అతడినే అఫ్గాన్ కొనసాగించింది. ట్రాట్ శిక్షణ, ప్రణాళికలు కొత్త తరహా టీమ్‌ను ప్రపంచానికి పరిచయం చేశాయి. ఇప్పుడు సరైన ఫలితాలు అందిస్తున్నాయి.మహ్మద్ నబీ 15 ఏళ్ల క్రితం అంతర్జాతీయ క్రికెట్‌లో ఆ జట్టు ప్రస్థానం ప్రారంభమైంది. ఆరంభంలో ఐసీసీ వరల్డ్ క్రికెట్ లీగ్-డివిజన్-5లో జపాన్, బోట్స్‌వానావంటి జట్లతో తలపడిన టీమ్ ఇప్పుడు ఆసీస్, కివీస్, విండీస్, పాక్‌లను దాటి వరల్డ్ కప్ సెమీస్‌లోకి అడుగు పెట్టడం అసాధారణం. అఫ్గానిస్తాన్ ఆల్‌రౌండర్ మొహమ్మద్ నబీ 15 ఏళ్లుగా జాతీయ జట్టుకు ఆడుతున్నాడు. అఫ్గాన్ పురోగతికి అతను ప్రత్యక్ష సాక్షి.అఫ్గాన్ తరఫున ఏకంగా 45 ప్రత్యర్థి దేశాలపై విజయం సాధించిన టీమ్‌లలో అతను భాగస్వామి. ‘ఆరంభంలో మేం ఎదుర్కొన్న సమస్యలను దాటి ఇక్కడికి రావడం ఎంతో గొప్పగా అనిపిస్తోంది. మా ఘనతల వెనక ఎన్నో కష్టాలు, త్యాగాలు ఉన్నాయి. అవి ఇప్పుడు ఫలితాన్ని అందించాయి’ అని నబీ చెప్పాడు. ఈ టోర్నీలో అఫ్గాన్ టీమ్ ప్రదర్శనలతో పలువురు కీలక పాత్ర పోషించారు.కల నిజమైంది సెమీస్‌కు చేరడం కలగా ఉంది. ఇంకా నమ్మలేక పోతున్నాను. న్యూజిలాండ్‌పై గెలుపుతో మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. మేం చేసింది తక్కువ స్కోరని తెలుసు. కానీ గట్టిగా పోరాడాలని నిర్ణయించుకున్నాం.మా ప్రణాళికలను సమర్థంగా అమలు చేశాం. జట్టులో ప్రతీ ఒక్కరు తమ పాత్ర సమర్థంగా పోషించారు. ఇది పెద్ద ఘనత మా దేశంలో ప్రజలకు సంతోషం పంచాలని కోరుకున్నాం. అక్కడ ఇప్పుడు సంబరాలు జరుగుతున్నాయి.

## కోహ్లీ స్థానంలో టీ20 మాన్‌స్టర్.. సెమీస్‌కు ముందుగా టీమిండియాలో కీలక మార్పులు



టీ20 ప్రపంచకప్ తుది అంకానికి చేరుకుంది. మరికొద్ది గంటల్లో రెండు సెమీఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. మొదటి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ పోటీ పడుతుండగా..రెండో మ్యాచ్‌లో భారత్, ఇంగ్లాండ్ తలబడనున్నాయి. గయానా వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగే సెమీఫైనల్ మ్యాచ్ కోసం టీమిండియా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఈ మ్యాచ్‌కు ముందుగా టీమిండియా జట్టులో కీలక మార్పులు ఉండొచ్చునన్న వస్తున్నాయి.టోర్నీలో ఓపెనింగ్ జోడి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పెద్దగా అంచనాలు అందుకోలేదు. అంతేకాకుండా విరాట్ కోహ్లీ ఈ టోర్నీలో వరుసగా ఫెయిల్ అవుతూనే వచ్చాడు. దీంతో విరాట్ కోహ్లీ స్థానంలో యశస్వి జైస్వాల్‌ను ఓపెనర్‌గా తీసుకోనున్నారని తెలుస్తోంది. ఈ టోర్నీలో ఇప్పటిదాకా ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని టీమిండియా.. కీలకమైన సెమీఫైనల్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌తో తలబడనుంది. 2022లో ఇదే టీమ్‌తో తలబడిన టీమిండియా.. ఆ టోర్నీలో ఘోర ఓటమిపాలైంది. దీంతో ఈసారి రివెంజ్ తీర్చుకోవాలని కసితో ఉంది రోహిత్ సేన. అందుకే స్ట్రాంగ్ ప్లేయర్స్‌తో బరిలోకి దిగాలని ప్రణాళికలు రచిస్తోంది.ఓపెనింగ్‌లో కోహ్లీ పూర్తిగా పేలవ ఫామ్ కొనసాగిస్తున్నాడు. మొన్న ఆసీస్‌పై కూడా విరాట్ డకౌట్ అయ్యాడు. టోర్నీ ఇది అతడికి రెండో డక్. ఇప్పటివరకు కోహ్లీ కేవలం 11 యావరేజ్‌తో కేవలం 66 పరుగులే చేశాడు. కాబట్టి కోహ్లీని ఎప్పటిలానే మూడో స్థానంలో దింపి.. జైస్వాల్‌ను ఓపెనర్‌గా బరిలోకి దింపనున్నారట. ఆల్‌రౌండర్ శివమ్ దూబే స్థానంలో జైస్వాల్ తుది జట్టులోకి వచ్చే అవకాశముందట. ఈ ఒక్క మార్పు మినహా.. మిగతా టీం.. సేమ్ టూ సేమ్ కొనసాగనుంది.**టీమిండియా జట్టు(అంచనా):**రోహిత్ శర్మ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే/యశస్వి జైస్వాల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రా

## ఆఫ్ఘాన్ ఛీటింగ్ పై.. ఐసీసీ సీరియస్

టీ 20 ప్రపంచకప్ సూపర్ 8లో జరిగిన చివరి మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది.బాల్ బాల్ కి మధ్య గెలుపోటములు ఇరుజట్లవైపు దోబుచులాడిన మ్యాచ్ లో ఆఫ్ఘాన్ గెలిచినా.. కొన్ని నాటకీయ పరిణామాలు జరిగాయి. అందులో ముఖ్యంగా ఆఫ్ఘాన్ ఆల్ రౌండర్ గుల్బాదిన్ నైబ్ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంలో ఐసీసీ సీరియస్ గా ఉందనే వార్తలు రావడంతో మరింత హాట్ టాపిక్ గా మారిపోయింది.అందరికీ తెలిసిన విషయమే.. ఆఫ్ఘాన్ మొదట బ్యాటింగ్ చేసి 115 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో బంగ్లాదేశ్ 8 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. అయితే వర్షం పడే అవకాశాలు ఉండటంతో మ్యాచ్ ని ఆలస్యం చేయమని ఆఫ్ఘాన్ హెడ్ కోచ్ ట్రాట్ డగౌట్ నుంచి సూచనలు చేశాడు. వెంటనే గుల్బాదిన్ దానిని అక్షరాలా అమలు చేశాడు.ఈ టెక్నిక్ వర్కవుట్ అయ్యింది. సరిగ్గా బంగ్లాదేశ్ 11.4 ఓవర్లు ముగిసే సరికి 81/7 పరుగులు చేసింది. అప్పుడు వర్షం చినుకులు మొదలవుతున్నాయి. ఈ సమయంలో మ్యాచ్ ఆగిపోతే డీఎల్ సీ ప్రకారం బంగ్లాదేశ్ గెలుస్తుంది. అప్పటికి మ్యాచ్ లో 2 పరుగులతో ముందంజలో ఉంది.ఈ సమయంలో అంపైర్లు ఏం చేశారంటే, ఓ ఓవర్ ను ఫినిష్ చేయాలని భావించారు. ఈ క్రమంలో అప్పటికే 4 బంతులు వేసిన నూర్ అహ్మద్ ను అంపైర్లు ఓవర్ పూర్తి చేయమని ఆదేశించారు. అక్కడగానీ ఒక ఫోర్ వచ్చిందంటే, ఇక ఆఫ్ఘాన్ పని అయిపోయినట్టే. ఈ క్రమంలో స్లిప్ లో ఫీల్డింగ్ చేస్తున్న గుల్బాదిన్ నయిబ్ ఒక్కసారి కిందపడిపోయాడు.కండరాలు పట్టేశాయంటూ నొప్పితో విలవిల్లాడినట్టు నటించాడు. అని అందరూ అనేమాట. ఈ సమయంలో వర్షం పెద్దదైంది. దీంతో మ్యాచ్ ని అంపైర్లు నిలిపేశారు. ఫిజియో వచ్చి నయిబ్ ను జాగ్రత్తగా తీసుకువెళ్లాడు. అయితే ఇక్కడివరకు డ్రామా అంతా బాగానే ఉంది. అంత నొప్పితో విలవిల్లాడిన నయిబ్ వచ్చి, రెండు ఓవర్లు బౌలింగు వేశాడు. ఇక్కడే అందరికీ అనుమానాలు వచ్చాయి.హమ్మా.. నయీబు ఎంత పనిచేశావని అందరూ ముక్కున వేలేసుకున్నారు. మ్యాచ్ అయ్యిన తర్వాత మాత్రం తను ఛీటింగు చేశాడనే విమర్శలు మిన్నంటాయి. మాజీలు చాలామంది నయీబ్ కి ఆస్కార్ ఇవ్వాలని పోస్టులు పెడుతున్నారు. కొందరు ఏమంటున్నారంటే, తను రెండు బాల్స్ ఉండగా లేట్ చేశాడు. నిజంగా మ్యాచ్ రద్దయిపోతే, అప్పుడు అనుకోవాలి. మళ్లీ మ్యాచ్ స్టార్టయ్యింది. ఆఫ్ఘాన్లు అద్భుతంగా ఆడారు కదా అంటున్నారు.ఐసీసీ రూల్ బుక్ ప్రకారం ఉద్దేశపూర్వకంగా మ్యాచ్ ఆలస్యం చేస్తే ఆర్టికల్ 2.10.7 ప్రకారం లెవల్ 1 లేదా 2 నేరంగా పరిగణిస్తారు. ఈ క్రమంలో 100 శాతం మ్యాచ్ ఫీజు జరిమానా, రెండు సస్పెన్షన్ పాయింట్లు విధించే అవకాశం ఉంది. అంతేకాదు 5 పరుగుల పెనాల్టీ కూడా విధించే అవకాశం ఉంది. అయితే అంపైర్లు పెనాల్టీ విధించలేదు. వాళ్లేం రిపోర్ట్ చేయలేదు. కానీ ఐసీసీ మాత్రం ఈ విషయంలో సీరియస్ గా ఉందనే వార్తలు వినిస్తున్నాయి.





## రోహిత్ శర్మ తోపు ప్లేయర్! విరాట్‌కి అస్సలు టెక్నిక్ లేదు...
## సునీల్ గవాస్కర్‌కి కోహ్లీ అంటే ఎందుకింత పగ...





అంతకుముందు 2014 టీ20 వరల్డ్ కప్‌లో, 2016 టీ20 వరల్డ్ కప్‌లో ‘ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ’ అవార్డులు గెలిచి, టీమిండియా సక్సెస్‌లో కీలక పాత్ర పోషించాడు విరాట్ కోహ్లీ..2023 వన్డే వరల్డ్ కప్‌లో టీమిండియా, ఫైనల్ దాకా రావడానికి, 2022 టీ20 వరల్డ్ కప్‌లో సెమీ ఫైనల్ దాకా రావడానికి విరాట్ కోహ్లీయే కారణం. ఈ విషయాన్ని మరిచిపోయి, విరాట్ కోహ్లీ ఆటను తీవ్రంగా ట్రోల్ చేస్తున్నాడు టీమిండియా మాజీ క్రికెటర్ సునీల్ గవస్కర్...కొన్నాళ్లుగా సునీల్ గవాస్కర్, విరాట్ కోహ్లీ మధ్య సంబంధాలు సరిగ్గా లేవు. 2020 ఐపీఎల్ సమయంలో విరాట్ కోహ్లీ అనుష్క శర్మను ఉద్దేశిస్తూ సునీల్ గవాస్కర్ చేసిన నీచమైన కామెంట్లపై దుమారం రేగడమే దీనికి కారణం. ఈ కారణంగానే విరాట్ కోహ్లీ అంటే పగతో రగిలిపోతూ, అతన్ని తిట్టడానికి, ట్రోల్ చేయడానికి అవకాశం ఎప్పుడు వస్తుందా? అని ఎదురుచూస్తున్నాడు సునీల్ గవాస్కర్..‘రోహిత్ శర్మ ఓ లెఫ్ట్ హ్యాండ్ బౌలర్‌కి అవుట్ అయ్యాడు. అంతకుముందు మ్యాచ్‌లో లెఫ్ట్ హ్యాండర్‌కే వికెట్ ఇచ్చాడా? లేదు.. ఎందుకంటే రోహిత్ శర్మ టెక్నిక్‌లో ఎలాంటి లోపం లేదు. వ్యక్తిగత రికార్డుల గురించి ఏ మాత్రం ఆలోచించకుండా టీమ్ కోసమే ఆడుతున్నాడు. ప్రస్తుతం చాలామంది లెఫ్ట్ హ్యాండ్ బౌలర్లు ఉన్నారు. ట్రెంట్ బౌల్ట్, మిచెల్ స్టార్క్, షాహీన్ షా ఆఫ్రిదీ.. వీరిలో చాలామంది లెఫ్ట్ ఆర్మ్ స్వింగ్ చేస్తారు.. ఓపెనింగ్ బ్యాటర్లకు ఇది చాలా పెద్ద ఛాలెంజ్..అయితే రోహిత్ శర్మ మాత్రం అవుట్ అవుతానని ఏ మాత్రం భయపడడం లేదు. తాను ఉన్నంతసేపు ఏ ఉద్దేశంతో క్రీజులోకి వచ్చాడో అలాగే బ్యాటింగ్ చేస్తున్నాడు. విరాట్ కోహ్లీ బ్యాటింగ్‌లో అది కనిపించడం లేదు. బార్బోడాస్‌లో 24 పరుగులు చేశాడు. బ్యాట్ మీదకి చక్కగా బాల్ వస్తున్నప్పుడు కూడా 24 పరుగులు చేయడానికి 24 బంతులు తీసుకున్నాడు.ఆ తర్వాత బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో కాస్త ముందుకు వచ్చి ఆడడం మొదలెట్టాడు. అయినా బ్యాట్‌ని మిడిల్ చేయలేకపోయాడు. అతను అవుట్ అవుతున్న విధానం చూడండి. విరాట్ కోహ్లీ బ్యాలెన్స్ ఏ మాత్రం సరిగ్గా లేదు. క్రీజులో సరిగ్గా నిలబడడం లేదు. ఒకవేళ అతని బ్యాలెన్స్ సరిగ్గానే ఉందంటే దిగులు చెందాల్సిన విషయం ఇంకేదో ఉంది. అతని బ్యాటింగ్‌లో టెక్నిక్ లోపించింది..’ అంటూ కామెంట్ చేశాడు సునీల్ గవాస్కర్..ఇదే సునీల్ గవాస్కర్, బంగ్లాతో మ్యాచ్‌లో రోహిత్ అవుట్ కాగానే, ‘రోహిత్ వ్యక్తిగత రికార్డుల గురించి కాకుండా టీమ్ గురించి ఆలోచిస్తున్నాడు. అతను టీమ్ మ్యాన్’ అంటూ కామెంట్ చేశాడు. అదే విధంగా షాట్‌కి ట్రై చేసి విరాట్ కోహ్లీ అవుట్ కాగానే, ‘అతను ఏం చేయాలని ట్రై చేస్తున్నాడు.. ఇలాంటి షాట్ ఆడాల్సిన అవసరం ఏముంది?’ అంటూ వ్యాఖ్యానించాడు. సునీల్ గవాస్కర్, కావాలని విరాట్ కోహ్లీని ట్రోల్ చేస్తూ, రోహిత్ శర్మను పొగుడుతూ చేస్తున్న వ్యాఖ్యలు, ఫ్యాన్స్ అందరూ గమనిస్తూనే ఉన్నారు..

## ఈసారి ఆ జట్టుకి టీ20 వరల్డ్ కప్ గెలిచే సత్తా ఉంది : షోయబ్ అక్తర్



టీ20 వరల్డ్ కప్ -2024లో టీమిండియా లీగ్, సూపర్-8 దశలో ఒక్క మ్యాచ్లో కూడా ఓడిపోకుండా సెమీ ఫైనల్ చేరుకుంది. కీలక మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఓడించి సెమీస్‌కి చేరుకుంది.ఈ క్రమంలో ఫైనల్‌లో అడుగుపెట్టేందుకు.. ఇంగ్లండ్‌తో సెమీఫైనల్ లో తలపడనుంది.సెయింట్ లూసియా వేదికగా గురువారం(జూన్ 27) ఈ మ్యాచ్ జరుగనుంది.ఈ నేపథ్యంలో పాక్ మాజీ ఫాస్ట్‌బౌలర్ షోయబ్ అక్తర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వన్డే ప్రపంచకప్ - 2023లోనే రోహిత్ ట్రోఫీ గెలవాల్సిందని.. ఈసారి కూడా టీమిండియాకే గెలిచే అర్హత ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ”ఇండియా అద్భుతంగా ఆడింది. ఇది మీ వరల్డ్‌కప్. ఈసారి మీరు కచ్చితంగా గెలవాలి. ఉపఖండంలోనే ప్రపంచకప్ ట్రోఫీ ఉండాలి.ఇటీవలే మంచి అవకాశం మిస్ అయ్యారు. ఈసారి మాత్రం వందకు వంద శాతం మీకే టైటిల్ గెలిచే అర్హత ఉంది. నా పూర్తి మద్దతు మీకే అని అన్నారు. రోహిత్ వ్యూహాలు బాగున్నాయి. ట్రోఫీ గెలిచేందుకు అతడు అర్హుడు అని రోహిత్ శర్మ పై ప్రశంసల జల్లు కురిపించారు.వన్డే వరల్డ్‌కప్-2023లో ఆస్ట్రేలియా చేతిలో ఓడిన టీమిండియా , ఈసారి డిప్రెషన్ నుంచి బయటపడి ప్రత్యర్థిని సరైన సమయంలో దెబ్బకొట్టింది” అని షోయబ్ అక్తర్ టీమిండియా క్రికెటర్లని ఆకాశానికెత్తాడు.

# టోటల్ 1428 కోట్లతో బాక్సాఫీస్ వద్ద ప్రభాస్ ఊచకోత.. అలాంటి ఘనత అందుకున్న ఇండియన్ ఫస్ట్ హీరో మన డార్లింగే..!

సినిమా ఇండస్ట్రీలో రికార్డులు క్రియేట్ చేయాలి అన్న ఆ రికార్డ్స్ బద్దలు కొట్టాలి అన్న స్టార్ల కే సాధ్యమవుతుంది . అలాంటి రికార్డ్స్ ను టైర్ 2 హీరోలు బద్దలు కొట్టలేరు .అయితే ఇప్పుడు ప్రభాస్ సాధించిన ఒక అరుదైన రికార్డ్ సోషల్ మీడియాలో బాగా ట్రెండ్ అవుతుంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 1428 కోట్లతో బాక్సాఫీస్ వద్ద ఊచ కోత కోసేసి క్రేజీ రికార్డ్ అందుకున్న తొలి ఇండియన్ హీరోగా సంచలన రికార్డులు నెలకొల్పాడు . దీంతో సోషల్ మీడియాలో ప్రభాస్ పేరు మారు మ్రోగిపోతుంది .నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ నటించిన లేటెస్ట్ మూవీ కల్కి . దీపికా పదుకొనే - దిశా పటానీలు ఈ సినిమాల్లో హీరోయిన్లుగా నటించారు. అమితాబచ్చన్ కమల్ హాసన్ కీలకపాత్రలో నటించారు . అదేవిధంగా ఈ సినిమాలో విజయ్ దేవరకొండ - నాని లాంటి హీరోలు కూడా గెస్ట్ పాత్రలో నటించారు . అంతేకాదు ఒకప్పటి సీనియర్ హీరోయిన్ శోభన కూడా ఈ సినిమాలో ఇంపార్టెంట్ పాత్రలో కనిపించింది . మరి కొద్ది గంటల్లోనే ఈ



సినిమా థియేటర్స్ రిలీజ్ కాబోతుంది. ప్రపంచవ్యాప్తంగా అన్ని ఏరియాలో కలుపుకొని 270 కోట్ల మేర థియేట్రికల్ బిజినెస్ చేసి సత్తా చాటుకున్నింది కల్కి.కాగా ప్రభాస్ నటించిన సాహో మూవీ రాధే శ్యామ్ మూవీ కాస్త డిసప్పాయింట్ చేసినప్పటికీ .. ఆ సినిమాలు వరల్డ్ వైడ్ గా అన్ని ప్రాంతాలకు కలుపుకొని 203 కోట్ల మీద థియేట్రికల్ బిజినెస్ జరిగింది . అంతేకాదు బాహుబలి 2 తర్వాత సక్సెస్ అందుకోలేకపోయిన ప్రభాస్ నటించిన ఆది పురుష్ కూడా 240 కోట్ల మీద థియేట్రికల్ బిజినెస్ ను సాధించింది . ఇక సలార్ విషయానికి వస్తే ఏకంగా రెండు తెలుగు రాష్ట్రాలలో కలుపుకొని 120 కోట్లు ప్రపంచవ్యాప్తంగా కలుపుకొని 345 కోట్ల వ్యాపారం చేసింది . కల్కి 2898 ఏడీ' మూవీకి రికార్డు స్థాయిలో రూ. 370 కోట్లు బిజినెస్ జరిగింది. ఇలా ప్రభాస్ లాస్ట్ గా నటించిన ఐదు సినిమాలకు కలిపి ఏకంగా 1428 కోట్ల మీద ప్రీ బిజినెస్ జరిగింది . తద్వారా భారత సినీ చరిత్రలోనే ఇంత మొత్తంలో బిజినెస్ చేసిన వన్ అండ్ ఓన్లీ హీరోగా ప్రభాస్ సంచలన రికార్డు నెలకొల్పాడు..!!

## పార్లమెంటులో కలిసిన ఆ సినిమా హీరో హీరోయిన్లు



హిమాచల్ ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత కంగనా రనౌత్ వార్తల్లో నిలిచారు. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్ కూడా బీహార్‌లోని హాజీపూర్ ఎంపీగా గెలిచారు.అంతేకాదు తమ పార్టీ పోటీ చేసిన ఐదుకు ఐదు ఎంపీ స్థానాల్లో గెలిపించుకుని హాట్ టాఫిక్ అయ్యారు. అయితే కంగనా, చిరాగ్ గతంలో ఓ సినిమాలో నటించారు. చిరాగ్, కంగనా జంట 13 ఏళ్ల క్రితం ఓ సినిమాలో కనిపించారు. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ హాట్ టాఫిక్ అయ్యారు.కొత్తగా ఎన్నికైన ఎంపీలిద్దరూ పార్లమెంటు భవనానికి చేరుకున్నారు. కంగనా, చిరాగ్‌ల మధ్య చిన్నపాటి చిట్‌చాట్ జరిగింది. కంగనాను చిరాగ్ ఆప్యాయంగా దగ్గరికి తీసుకున్నారు. ఆ తర్వాత కంగనా.. చిరాగ్‌తో నవ్వుతూ మాట్లాడుకుంటూ చేతిలో చేయి వేసి పార్లమెంట్ హౌస్‌లోకి వెళుతారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.చిరాగ్ పాశ్వాన్ తన తొలి చిత్రంలో కంగనా రనౌత్‌తో కలిసి పనిచేశాడు. 13 ఏళ్ల క్రితం వీరిద్దరు నటించిన 'మిలే నమిలే హమ్' సినిమా విడుదలైంది. ఇందులో కంగనా కథానాయిక. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అట్టర్ ప్లాప్‌గా నిలిచింది.

## వివాదంలో తమన్నా.. 7వ తరగతి విద్యార్థులకి పాఠంగా జీవిత చరిత్ర?

బెంగళూరు హెబ్బల్‌లోని సింధీ కాలేజీలో, నటి తమన్నాపై 7వ తరగతి విద్యార్థులకు అందించిన టెక్ట్స్ బుక్ వివాదానికి దారితీసింది.దీన్ని తల్లిదండ్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బెంగళూరులోని హెబ్బాల్‌లోని సింధీ కాలేజీ ఈ వివాదానికి కారణమైంది. సింధీ కాలేజీ 7వ తరగతి పాఠ్యాంశంలో నటి తమన్నా గురించిన పాఠాన్ని చేర్చడం వివాదానికి దారితీసింది. తమన్నా పాఠాన్ని చేర్చడంపై పలువురు తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇచ్చిన పాఠ్యాంశాలు మీడియాలో కూడా ప్రసారమయ్యాయి. సింధీ కాలేజ్ ఎక్స్‌ట్రా కరిక్యులర్‌లో తమన్నాపై పాఠం చేర్చబడింది. దాని యొక్క ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సింధీ కమ్యూనిటీకి తెలియజేసే ముఖ్యమైన విషయాలు రాసిన చోటే తమన్నా యొక్క పాఠం చేర్చబడింది. తమన్నా పుట్టిన తేదీ, తమన్నా చేసిన సినిమాల వివరాలు పాఠంలో ఇవ్వబడ్డాయి. సింధు సంఘం అనుకూలతలను పరిచయం చేయడానికి ఆమె గురించి ప్రచురించి ఇప్పుడు వివాదంలో చిక్కుకున్నారు. ఈ పాఠం 7వ తరగతి విద్యార్థులకు ఇవ్వబడుతుంది. తెలుగు మరియు తమిళంలో నటి చేసిన సినిమాలు మరియు ఆమె నటన గురించి టెక్ట్స్ లో పేర్కొన్నారు. సింధ్ విభజన తర్వాత జీవితం. తమన్నా యొక్క టెక్ట్స్ మైగ్రేషన్, కమ్యూనిటీ అండ్ కాన్ఫ్లిక్ట్ పేరుతో ఉంది. ఇక ఈ పాఠంలో బాలీవుడ్ నటుడు రణబీర్ సింగ్ గురించి కూడా మెన్షన్ చేశారు. తమన్నా గురించి పాఠంలో చేర్చడంపై తల్లిదండ్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ మా పిల్లలు ఆమె గురించి నేర్చుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. అలాంటి నటి నుంచి పిల్లలు ఏం నేర్చుకుంటారని ప్రశ్నించారు. తమన్నా పోర్న్ తరహా చిత్రాల్లో నటించిందని, పిల్లలు కూడా ఆమె గురించి మమ్మల్ని ప్రశ్నలు అడుగుతున్నారని తల్లిదండ్రులు కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై యాజమాన్య బోర్డును ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దీనిపై తల్లి దండ్రులు బాలల హక్కుల కమిషన్, ప్రైవేట్ పాఠశాలల సమాఖ్యకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఈ తల్లి శాపం మీకు కచ్చితంగా తగులుతుంది.. రేణు ఆగ్రహం




నటి రేణు దేశాయ్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటారనే విషయం తెలిసిందే. అయితే పలు సందర్భాల్లో రేణు దేశాయ్ ట్రోలింగ్‌ను సైతం ఎదుర్కోవాల్సి వస్తుంది. మరీ ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించడం, ఏపీ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం రేణు దేశాయ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నారు. ఇటీవల ఓ అభిమాని రేణు దేశాయ్‌ని ఉద్దేశిస్తూ.. మీరు దురదృష్టవంతులు అంటూ కామెంట్ చేయగా. దీనిపై రేణు దేశాయ్ ఓ రకంగా ఆవేదన వ్యక్తం చేశారు.అయితే తాజాగా మరోసారి రేణుదేశాయ్ ఇలాంటి నెగిటివ్ కామెంట్స్‌పై తీవ్రంగా స్పందించారు. తాజాగా పవన్ కళ్యాణ్ తన సతీమణి అనా లెజినోవా, పిల్లలు అకీరా నందన్ , ఆద్యలతో సరదాగా దిగిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. అయితే ఈ ఫొటోను ఉపయోగించే కొందరు అత్యుత్సాహం ప్రదర్శించారు. మీమ్స్‌ను తయారు చేసి రేణు దేశాయ్‌ను అవనమానపరిచేలా కామెంట్స్ చేశారు. దీంతో ఈ వారిపై రేణు దేశాయ్ ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో పవన్, అనా లెజినోవాతో పాటు తన పిల్లలు దిగిన ఫొటోను షేర్ చేస్తూ సుదీర్ఘ పోస్ట్‌ను రాసుకొచ్చారు.ఈ ఫొటోతో పాటు.. 'ఆ ఫొటోను నేను ఏ విధంగా క్రాప్ చేస్తానని, ఎలా పోస్టు చేస్తానని మీమ్స్, జోక్‌లు పేల్చే భయంకరమైన వ్యక్తులూ.. మీకూ ఒక కుటుంబం ఉందని గుర్తుంచుకోండి. తల్లిని ఎగతాళి చేసేలా ఉన్న పోస్ట్‌ను చూసి నా కుమార్తె ఏడ్చింది. సెలబ్రిటీలు, రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులను ఎగతాళి చేసే మీకూ ఇంట్లో తల్లి, అక్కాచెల్లెళ్లు, కూతుర్లు ఉంటారని గుర్తుంచుకోండి' అంటూ ఘాటుగా స్పందించారు.'ఈ రోజు నా కుమార్తె ఎంతో బాధ అనుభవించింది. ఆమె కన్నీళ్లు కర్మ రూపంలో మిమ్మల్ని వెంటాడతాయని గుర్తుంచుకోండి. పొలినా, మార్క్ (పవన్–అనా లజినోవాల సంతానం) సైతం ఇలాంటి విచక్షణ లేని కామెంట్లు, మీమ్స్‌తో ప్రభావితం అవుతారు. ఇలాంటి మీమ్ పేజీలను నిర్వహించేవారు సమాజంలో అత్యంత భయంకరమైన వ్యక్తులు. ఈ తల్లి శాపం మీకు కచ్చితంగా తగులుతుంది. ఈ పోస్టు చేయడానికి ముందు వంద సార్లు ఆలోచించాను. అయితే నా కుమార్తె కోసం, ఆమె అనుభవించిన బాధను దృష్టిలో ఉంచుకొని పోస్టు చేశాను" అని రేణు దేశాయ్ పేర్కొన్నారు.

## ఏకంగా మూడు ఆఫర్లు.. బాలీవుడ్‌లో తగ్గేదేలే అంటున్న రష్మిక




స్టార్ బ్యూటీ రష్మిక మందన్న ఒక సినిమా తర్వాత మరొక సినిమా ఆఫర్ అందుకుంటూ కెరియర్‌లో ఒక రేంజ్ లో ముందుకు దూసుకు వెళుతుంది.ఈ మధ్యనే బాలీవుడ్‌లో యానిమల్ సినిమాతో.. రష్మిక మంచి బ్లాక్ బస్టర్ అందుకుంది.ప్రస్తుతం హిందీలో రష్మిక.. చావా అనే ఒక సినిమాలో నటిస్తోంది. అంతేకాకుండా సల్మాన్ ఖాన్.. హీరోగా నటిస్తున్న సికిందర్ సినిమాలో కూడా రష్మిక హీరోయిన్ పాత్ర పోషిస్తుంది. తాజా సమాచారం ప్రకారం.. ఇప్పుడు రష్మికకి.. ముచ్చటగా బాలీవుడ్ లో ముచ్చటగా.. మూడో ఆఫర్ కూడా వచ్చేసినట్లు తెలుస్తోంది.ప్రముఖ బాలీవుడ్ నిర్మాత దినేష్ విజన్.. వాంపైర్స్ ఆఫ్ విజయ్ నగర్ అంటూ ఒక హారర్ కామెడీ యూనివర్స్ సృష్టించాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ మధ్యనే ముంజియా సినిమాని నిర్మించి.. మంచి హిట్ అందుకున్న దినేష్ విజన్.. ఇప్పుడు ఆ సినిమాకి దర్శకత్వం వహించిన ఆదిత్య సర్పోద్దర్ తోనే ఈ వాంపైర్స్.. ఆఫ్ విజయ్ నగర్ సినిమాని కూడా ప్లాన్ చేస్తున్నారు.ఈ సినిమాలో హీరోగా ఆయుష్మాన్ ఖురానాని.. ఎంపిక చేయగా హీరోయిన్ పాత్ర కోసం.. రష్మిక మందన్నని రంగంలోకి దింపినట్లు తెలుస్తుంది. ఆయుష్మాన్ ఖురానాతో కలిసి పని చేయటం.. రష్మికకి ఇదే మొదటిసారి. ఆయిష్మాన్ కరణ్ జోహార్ నిర్మాణంలో ఒక సినిమాతో బిజీ గా ఉన్నారు. అంతేకాకుండా బోర్డర్ 2 అనే సినిమాలో కూడా నటిస్తున్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత.. వాంపైర్స్ ఆఫ్ విజయ్ నగర్ సినిమా పట్టాలెక్కనుంది.ఈలోపు రష్మిక మందన్న కూడా పుష్ప 2.. పూర్తి చేసి సికిందర్ షూటింగ్ కూడా మొదలు పెట్టబోతోంది. వాంపైర్స్ ఆఫ్ విజయ్ నగర్ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు.. త్వరలో వెలువడనున్నాయి. ఏదేమైనా బాలీవుడ్ లో రష్మిక స్పీడ్ చూస్తున్న.. ఫ్యాన్స్ కూడా షాక్ అవుతున్నారు. మరోవైపు రష్మిక తెలుగులో రెయిన్బో, గర్ల్ ఫ్రెండ్ సినిమాలలో కూడా నటిస్తుంది. కోలీవుడ్ స్టార్ ధనుష్. సరసన కుబేర సినిమాలో కూడా రష్మిక కనిపించనున్న సంగతి తెలిసిందే.

## పేరుకు ముంబై ముద్దుగుమ్మలే కానీ.. చూపంతా టాలీవుడ్‌పైనే.!







పేరుకు వాళ్లు ముంబై ముద్దుగుమ్మలే కానీ చూపంతా మాత్రం టాలీవుడ్‌పైనే ఉంది. ఒక్కరో ఇద్దరో కాదు.. బాలీవుడ్ బ్యూటీస్ అంతా ఇప్పుడు తెలుగు వైపు పరుగులు తీస్తున్నారు.మన హీరోలు కూడా ఎక్కువగా నార్త్ హీరోయిన్స్ కావాలంటున్నారు. ఇటు ఎన్టీఆర్.. అటు రామ్ చరణ్.. హీరో ఎవరైనా జోడీ మాత్రం బాంబే భామే అంటున్నారు. తెలుగు ల్లో బాలీవుడ్ హీరోయిన్లు నటించడం కొత్తేం కాదు.. కానీ ఈ మధ్య ప్రతీ లోనూ బాలీవుడ్ బ్యూటీనే కనిపిస్తున్నారు.పేరుకు వాళ్లు ముంబై ముద్దుగుమ్మలే కానీ చూపంతా మాత్రం టాలీవుడ్‌పైనే ఉంది. ఒక్కరో ఇద్దరో కాదు.. బాలీవుడ్ బ్యూటీస్ అంతా ఇప్పుడు తెలుగు వైపు పరుగులు తీస్తున్నారు.మన హీరోలు కూడా ఎక్కువగా నార్త్ హీరోయిన్స్ కావాలంటున్నారు. ఇటు ఎన్టీఆర్.. అటు రామ్ చరణ్.. హీరో ఎవరైనా జోడీ మాత్రం బాంబే భామే అంటున్నారు. తెలుగు ల్లో బాలీవుడ్ హీరోయిన్లు నటించడం కొత్తేం కాదు.. కానీ ఈ మధ్య ప్రతీ లోనూ బాలీవుడ్ బ్యూటీనే కనిపిస్తున్నారు.తాజాగా సెట్స్‌పై ఉన్న దేవరలో జాన్వీ కపూర్ హీరోయిన్.. తర్వాత సెట్స్‌పైకి రానున్న రామ్ చరణ్, బుచ్చిబాబు లోనూ ఈ భామే హీరోయిన్‌గా నటించబోతున్నారు. వీటితో పాటు సౌత్ ప్రాజెక్ట్స్‌లో జాన్వీ పేరు వినిపిస్తుంది.విడుదలకు సిద్ధమైన కల్కిలో దీపిక పదుకొనే మెయిన్ హీరోయిన్ కాగా.. రెండో హీరోయిన్‌గా దిశా పటానీ కనిపిస్తున్నారు. ప్రభాస్ అంటే చాలు.. కేవలం బాలీవుడ్ హీరోయిన్లు మాత్రమే నటిస్తున్నారు.

